# <u>చక్కని తల్లికి చాంగుభళా</u>

**రచయిత:** శ్రీ తాళ్లపాక అన్నమాచార్య **రాగం:** పాడి రాగం
**తాళం:** ఆది తాళం **క్రియలు:** 8

**ఆరోహణం:** స రి$_1$ మ$_1$ ప ని$_3$ స̇

**అవరోహణం:** స̇ ని$_3$ ప ద$_1$ ప మ$_1$ రి$_1$ స

**<u>పల్లవి:</u>**
చక్కని తల్లికి చాంగుభళా తన |
చక్కెర మోవికి చాంగుభళా ||
చక్కని తల్లికి చాంగుభళా...........

**<u>చరణం-1:</u>**
కులికెడి మురిపెపు కుమ్మరింపు తన |
సళుపు చూపులకు చాంగుభళా ||
పలుకుల సొలపుల పతితో కసరెడి |
చలముల అలుకకు చాంగుభళా || || చక్కని తల్లికి ||

**<u>చరణం-2:</u>**
కిన్నెరతో పతి కెలన నిలుచు తన |
చన్ను మెఱుగులకు చాంగుభళా ||
ఉన్నతి పతిపై నొరగి నిలుచు తన |
సన్నపు నడిమికి చాంగుభళా || || చక్కని తల్లికి ||

**<u>చరణం-3:</u>**
జందెపు ముత్యపు సరులహారముల |
చందన గంధికి చాంగుభళా ||
విందై వేంకట విభు పెనచిన తన |
సంది దండలకు చాంగుభళా|| || చక్కని తల్లికి ||

Kshetra Carnatic Classical Music, Kuchipudi and Western Dance Classes
(Online/Offline)
Anjali Sudheer Bandari - **+91 9966200544.** Copyright © www.meanjalisudheer.com